టాయిలెట్ల వద్ద వేచి చూస్తున్న మహిళలు

గట్టమ్మ వద్ద వసతుల లేమి..

సరిపడా టాయిలెట్లు లేక మహిళల ఇబ్బందులు

ములుగురూరల్, ఫిబ్రవరి7: ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ఆలయానికి వచ్చే మహిళాభక్తులు సరిపడా టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు. జాకారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన టాయిలెట్స్ తొమ్మది ఉండగా, ప్రస్తుతం భక్తుల రద్దీకి అవి సరిపోవడం లేదు. గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు జాతర ముగిసే వరకైనా తాత్కాలిక టాయిలెట్లను నిర్మించాల్సి ఉండగా, వాటి జాడలేదు. వేలాదిగా మేడారానికి వస్తున్న భక్తులు ముందుగా గట్టమ్మ వద్ద ఆగే ఆనవాయితీ ఉందని తెలిసినా కూడా ప్రభుత్వం సౌకర్యాలు కల్పించకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి తాత్కాలిక టాయిలెట్లను నిర్మించాలని వారు కోరుతున్నారు.

గట్టమ్మ వద్ద ఏర్పాటు చేసిన కొబ్బరికాయల దుకాణం

కొబ్బరికాయ@రూ.50

గట్టమ్మ ఆలయం వద్ద విక్రయాలు

ములుగురూరల్, ఫిబ్రవరి7: ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ఆలయం వద్ద కొబ్బరికా య రేటు భక్తులను బెంబేలెత్తిస్తోంది. రూ. 20 నుంచి 30కి విక్రయించాల్సిన వ్యాపారి భక్తుల రద్దీని చూసి రూ.50కి అమ్ముతున్నాడు. జాకారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో టెండర్ దక్కించుకున్న సంబంధిత వ్యాపారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. ఈ విషయమై జాకారం కార్యదర్శిని 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

మేడారంలో ఉచిత వైపై

బీఎస్ఎన్ఎల్ సన్నాహాలు

ములుగు, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో కమ్యూ నికేషన్ సేవలు ఎంతో కీలకం కానున్నాయి. మెరుగైన సేవలు అందించేందుకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సిద్ధమైంది. జాతరలో సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతోపాటు భక్తులు అధికంగా ఉండే 16 ప్రధాన ప్రాంతాల్లో ఉచిత వైపై సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే సత్యనారాయణరావు
- రూ.2.35 కోట్ల పనులు ప్రారంభం

టేకుమట్ల, ఫిబ్రవరి7 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ.2.35 కోట్లతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్నా మంత్రులు, సీఎం దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి దందాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. టేకుమట్ల, గోరికొత్తపల్లి మండలాలకు తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. చిట్యాల మండలం నవాబుపేట నుంచి సుబ్బక్కపల్లి మీదుగా టేకుమట్లకు రోడ్డు మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కుందనపల్లిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొని అధికారులు, నాయకులతో కలిసి పనులు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో అనిత, పీఆర్ ఏఈ రాజయ్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్‌గౌడ్, మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కత్తి సంపత్ గౌడ్, సదానందం, సంపత్, చిరంజీవి, నరేశ్, రాజిరెడ్డి, కొమురయ్య, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి ఆర్థిక వనరులు సమకూరుస్తానని, అనుమతులు తీసుకొస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేశ్‌నాయక్, డీఎస్పీ రాములు, సీఐ నరేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మేడారంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

- ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలి
- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి, ఫిబ్రవరి 7: మేడారం జాతర పరిసరాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ ట్యాంకులు, రోడ్లను శుభ్రం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మేడారంలోని సమ్మక్క భవన్‌లో బుధవారం పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా ప్రధాన ఎజెండాగా అధికారులు పనిచేయాలన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు నిర్దేశిత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. గ్రామంలోని తాగునీటి పైప్‌లైన్, కుళాయిల లీకేజీలను అరికట్టాలని, నీటికి ఇబ్బందులున్న వార్డులు, గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా, ఎక్కడపడితే అక్కడ చెత్తవేయకుండా చూడాలన్నారు. దోమలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య, డీఎల్‌పీవో స్వరూపారాణి, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ టూర్‌కు ఇరిగేషన్ అధికారులు

జయశంకర్ భూపాలపల్లి. ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): జిల్లాలో నిర్మించిన అన్నారం బరాజ్‌కు సంబంధించి ఇరిగేషన్ అధికారులు స్టడీ టూర్‌కు వెళ్లారు. ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు బృందం బుధవారం పుణేలో పర్యటించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. అన్నారం బరాజ్‌కు సంబంధించి డిజైన్ నిపుణులు, ఇరిగేషన్ అధికారులు, కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ ఏబీ పాండ్యాతో కలిసి పూర్తి స్థాయి స్టడీ చేస్తున్నట్లు సమాచారం. నేడు కూడా ఇరిగేషన్ టీం పుణేలో స్టడీ చేయనుంది.

వివరాలు నమోదు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

'గృహజ్యోతి'పై సర్వే ప్రారంభం

మహదేవపూర్,ఫిబ్రవరి 7:'గృహజ్యోతి' పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ వినియోగదారులను గుర్తించేందుకు మండలంలో బుధవారం విద్యుత్ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆధార్, రేషన్, సెల్ నంబర్, ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తు సంఖ్య, విద్యుత్ మీటర్ నంబర్ల వివరాలను నమోదు చేసుకున్నారు. వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ అధికారి శ్రీకాంత్ వెల్లడించారు.

ఎయిర్ వాల్వ్‌ను ఢీకొట్టిన లారీ

- ఎగిసిపడిన నీరు..
- పైపులైన్‌కు మరమ్మతు చేసిన జెన్‌కో అధికారులు

మహదేవపూర్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని భూపాలపల్లి కాకతీయ పవర్ ప్లాంట్‌కు సంబంధించిన పైప్‌లైన్ ఎయిర్ వాల్వ్‌ను బుధవారం లారీ ఢీకొట్టింది. దీంతో ఎయిర్ వాల్వ్ విరిగి నీరు ఎగిసిపడింది. విషయం తెలుసుకున్న జెన్‌కో అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పైప్‌లైన్‌కు మరమ్మతులు చేశారు.

ఎయిర్‌వాల్వ్ విరగడంతో ఎగిసిపడుతున్న నీరు

సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి

- జీఎం శ్రీనివాసరావు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల ఎన్నికైన సీఎంవోఏఐ (అధికారుల సంఘం) అధ్యక్షుడు టీ వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండీ జాకీర్ హుస్సేన్, మీర్జా యాసిన్ బేగ్, కార్యదర్శి కే రమేశ్, సంయుక్త సెక్రటరీ అబ్దుల్ మన్నన్, హరిప్రసాద్ బాబు, కోశాధికారి ఎస్ గణేశ్, సంయుక్త కోశాధికారి ఎం సాయికృష్ణకు జీఎం బుధవారం ప్రమాణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల సంఘం ప్రతినిధులు సమష్టిగా పనిచేస్తూ కార్మికులు, అధికారుల సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌వో జీఎల్ ప్రసాద్, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం పాల్గొన్నారు.

అధికారుల సంఘం ప్రతినిధులకు ప్రమాణ పత్రాలను అందజేస్తున్న జీఎం

గ్రంథాలయాలకు పుస్తకాల పంపిణీ

ములుగు రూరల్, ఫిబ్రవరి 7 : ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండీ అబ్దుల్‌హై బుధవారం తన కార్యాలయంలో పాఠశాలల గ్రంథాలయాలకు పుస్తకాలను పంపిణీ చేశారు. జిల్లాలోని 17ప్రాథమిక,40ప్రాథమికోన్నత, 9 ఉన్నత పాఠశాలలకు 17,232 పుస్తకాలు రాగా గ్రంథాలయ నిర్వాహకులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సమన్వయకర్త బద్దం సుదర్శన్‌రెడ్డి, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు రాజు, ఆర్శం, సాంబయ్య, ఎంఈవోలు శ్రీనివాసులు, దివాకర్‌తో పాటు సందీప్, ఆసిఫ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కాటారం, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సురేంద్రసింగ్ (33) బుధవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం బింజాసి గ్రామానికి చెందిన సురేంద్రసింగ్ అదే రాష్ట్రానికి చెందిన భవానీసింగ్, సోహన్‌లాల్ భార్గవ్‌తో కలిసి టైల్స్ పనుల నిమిత్తం కాటారం వచ్చారు. చింతకాని క్రాస్ వైపు గది అద్దెకు తీసుకొని ఉంటున్నారు. ఇబ్రహింపల్లిలో టైల్స్ పనులకు ముగ్గురు వెళ్లారు. పని మధ్యలోనే ద్విచక్ర వాహనంపై సురేంద్రసింగ్ వెళ్లాడు. అనంతరం బైక్ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు. దీంతో వారు ఉంటున్న గది వద్దకు వచ్చి చూడగా ఫ్యాన్ తగిలించే కొక్కేనికి కరెంట్ తీగ తో ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని భవానీసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

ఏటూరునాగారం : రోడ్లను శుభ్రం చేస్తున్న సిబ్బంది

వాజేడు : గుమ్మడిదొడ్డిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్, జీపీ సిబ్బంది

ర్యాలీ తీస్తూ.. అవగాహన కల్పిస్తూ..

- గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు
- పాల్గొన్న ప్రత్యేకాధికారులు, సిబ్బంది, విద్యార్థులు

నమస్తే నెట్‌వర్క్, ఫిబ్రవరి 7: జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను స్పెషలాఫీసర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రోడ్లపై చెత్తాచెదారం వేయొద్దని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. గ్రామపంచాయతీ కార్మికుల సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించారు. మురికి కాల్వల్లో చెత్తను, రోడ్డు పక్కనున్న పిచ్చి మొక్కలను తొలగించారు. విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

కాటారం : ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ, ప్రత్యేకాధికారి

మంగపేట : పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రవి

ముగ్గురు సీఐల బదిలీ

భూపాలపల్లి రూరల్/మహదేవపూర్/కాటారం, ఫిబ్రవరి 7 : భూపాలపల్లి జిల్లాలో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీసీఆర్‌బీలో విధులు నిర్వర్తిస్తున్న బోనాల రాజేశ్వర్‌రావును మహదేవపూర్‌కు, కరీంనగర్ కమిషనరేట్ సీటీసీలో పనిచేస్తున్న నాగార్జునరావును కాటారానికి బదిలీ చేయగా, ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. కాగా, అక్కడ పనిచేసిన సీఐ రంజిత్‌రావును మల్టీ జోన్-1కు బదిలీ చేశారు.

బహుమతులు అందుకున్న కేటీపీపీ విద్యార్థులు

అబాకస్‌లో మెరిసిన కేటీపీపీ విద్యార్థులు

గణపురం, ఫిబ్రవరి7: హైదరాబాద్‌లో గత నెల 28న నిర్వహించిన 19వ అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో చెల్పూర్ కేటీపీపీ విద్యార్థులు సత్తాచాటారు. దేశ విదేశాల నుంచి 1,500 మంది విద్యార్థులు పాల్గొనగా, కేటీపీపీ విద్యార్థులు 7 నిమిషాల్లో లక్షా ఇరవై వేల సమస్యలను పరిష్కరించి విజేతలుగా నిలిచారు. పారడైజ్ హర్యానా భవనంలో ఈ నెల 4న బహుమతులు అందుకున్నట్లు ట్రైన ర్ రాణి బుధవారం తెలిపారు. స్మితిక, హనీష్, వరెణ్య, దీక్షిత్, వర్షిత్, ఆరోన్, శ్రేయాన్ కార్తికేయ, గ్రేస్ అలివ్ సావరిన్, వివాన్, చర్విత, శ్రీహన్ కార్తికేయ, ఇవాన్ అభిషేక్, నవనీత్ నాయక్, వాంగ్మయి, షౌమిక్, శ్రీనిధి తదితరులు బహుమతులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు.

సంస్కృతి ఉట్టిపడేలా బొమ్మల కొలువు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 7: తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా బొమ్మల కొలువు నిర్వహించారని ఎన్ శారదాబలరాం అన్నారు. బుధవారం మంజూర్‌నగర్ బంగ్లాస్ ఏరియా ఫంక్షన్ హాల్‌లో సేవా సమితి అధ్యక్షురాలు మాధవి అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎన్. శారదాబలరాం, కల్యాణ ఎస్‌వీకే శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లలితా గుప్తా, వాసవీ ప్రసాద్, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

10న విశ్వకర్మ పథకంపై అవగాహన

ములుగు రూరల్, ఫిబ్రవరి 7 : ములుగు కలెక్టరేట్‌లో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపై ఈ నెల 10న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్రంగి, ఇనుప పనిముట్లు చేసే కమ్మరి, కంసాలి, చర్మకార వృత్తిలోని మోచీలు, బైటి కమ్మరి, బంగారు, వెండి తయారు చేసే వారు, కుమ్మరి, మేదరి, ఉప్పరి, పోరకలు, ఎరుకలి, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లే వారు, దర్జీలు, చేపలు పట్టే బెస్తవారితో పాటు 18 వృత్తుల వారు, హస్త కళాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఏటూరునాగారం : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జాతరలో కాలుష్యాన్ని నివారిద్దాం

విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

ఏటూరునాగారం, ఫిబ్రవరి 7: మేడారం జాతరలో కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ మండల కేంద్రంలో బుధవారం మనం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులు ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లను తీసుకెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు చౌలం శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పెద్దల నరేశ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, అధ్యాపకులు రవీందర్, ఘనసింగ్, క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ రాజారాం, రమణ, ఉపాధ్యాయులు రవీందర్, సంపత్, రాజు, రమేశ్, వేణుగోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ములుగురూరల్ : కాలుష్య నియంత్రణ మండలి విద్యా విభాగం ఆధ్వర్యంలో సంచార వాహనం ద్వారా పర్యావరణ పరిరక్షణపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట, నార సంచులను వెంట తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వరంగల్ రీజినల్ అధికారి సునీత, ప్రిన్సిపాల్ శారద పాల్గొన్నారు.

రామప్ప ఆదాయం రూ. 7.33 లక్షలు

వెంకటాపూర్, ఫిబ్రవరి 7: మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయ హుండీ ఆదాయం రూ. 7, 33, 433 వచ్చినట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఆలయంలోని హుండీల్లో గత 5 నెలల నుండి భక్తులు సమర్పించిన కానుకలు, నగదును దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్య వేక్షకులు అనిల్‌కుమార్ సమక్షంలో లెక్కించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకుమార్, ఏఎస్సై కృష్ణయ్య, అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్, సిబ్బంది శ్రావణ్, మార్క సంతోష్, గుడిమల్ల సంతోష్, దామోదర్, రత్న, రెవెన్యూ, పోలీస్, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో హుండీ కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

టీజీ సెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

- భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి7: టీజీ సెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11న రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాలల మినహా మిగిలిన అన్ని గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్ష టీజీ సెట్ నిర్వహిస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో పరీక్ష రాసే 2294 విద్యార్థుల కోసం ఏడు సెంటర్లను ఏర్పాటు చేశామని, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరీక్షల కో-ఆర్డినేటర్ భిక్షపతి, కేంద్రాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ఈవీఎంల తనిఖీ

ఈవీఎంలను పరిశీలిస్తున్న హరిప్రసాద్

ములుగురూరల్, ఫిబ్రవరి 7: రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం ములుగులో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సీ, వెబ్ కాస్టింగ్, ఈవీఎంలను భద్రపరిచిన, వెబ్ కాస్టింగ్ గదులను బుధవారం రాష్ట్ర సీఈవో సహాయ కార్యదర్శి హరిప్రసాద్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన చాంబర్‌లో హరిప్రసాద్‌కు ములుగు జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈ నెల 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఈవీఎం బ్యాలెట్ యూనిట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ పాట్ యంత్రాల వివరాలను వివరించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గట్టమ్మ శుద్ధి పండుగ

ములుగురూరల్, ఫిబ్రవరి7: జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ఆలయం వద్ద శుద్ధి పండుగను బుధ వారం ఘనంగా నిర్వహించారు. గట్టమ్మ తల్లి ఆలయాన్ని, గర్భగుడిని, అమ్మవారిని, ఆలయ ఆవరణలో ఉన్న సమ్మక్క-సారలమ్మల గద్దెలను నీటితో శుద్ధి చేసినట్లు గట్టమ్మ ప్రధాన పూజారి, ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ తెలిపారు. సమీపంలోని గుట్ట నుండి కంకవనం తీసుకువచ్చి సమ్మక్క-సారలమ్మల గద్దెలపై పూజారులంతా కలిసి ప్రతిష్ఠించామన్నారు. కార్యక్రమంలో పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, కొత్త రవి, కొత్త రమేష్, చిర్ర ముత్తేష్, శ్రీకాంత్, అచ్చ లక్ష్మణ్, చిర్ర మహేందర్, అరిగెల పూర్ణ చందర్, మొట్లపల్లి సరోజన, పరిగెల అనసూయ, మండపు లక్ష్మీ, ఈర్పిరెడ్డి సమ్మక్క, ఆదివాసీ నాయకపోడులు ఉన్నారు.

గట్టమ్మ ఆలయ ఆవరణలోని సారలమ్మ గద్దెను శుద్ధి చేస్తున్న పూజారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

WANTED HOSPITAL STAFF
★ GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

పోయినది
నామ్‌దేవ్ మౌనిక, వయస్సు: 32, C/o. నామ్‌దేవ్ గణేష్, ఇం.నెం. 1-5-29, జమామసీద్, కాజీపేట్, హనుమకొండ జిల్లా, తెలంగాణ స్టేట్. నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. W1546912, తేది: 25-01-2024 రోజున కాజీపేట నుండి ఫాతిమా నగర్ వెళ్ళే దారిలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపిన అడ్రసుకు తెలుపగలరు లేదా ఈ ఫోన్ నంబర్ 7386925757 కు తెలుపగలరు.

CHANGE OF NAME
I, KRUPAMMA KORLAPATI (Old Name), Residing at H.No.2-6-80, Shanthi Nagar, Circuit House Road, Nakkalagutta, Hanamkonda(M), Hanumakonda District-506001, Telangana State, have changed my name as KORLAPATI BENJAMIN KRUPAMMA (New Name) for all future purpose

CHANGE OF NAME
★ I, G. VENKATA RAJA REDDY (Old Name), S/o. GANTA MOHAN REDDY, R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to GANTA VENKAT RAJI REDDY (New Name)
NTW-0348

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565